నలుదిక్కులు
జాతీయ డిజిటల్ తెలుగు దినపత్రిక
ప్రతిక్షణం - ప్రజల పక్షం
జనరల్ న్యూస్
ఆదివారం 29/3/2026

## నిరుపేదలకు అండగా నిలిచిన యారగని నాగాశేషు గౌడ్




కోదాడ రూరల్ మార్చి 28,నలుదిక్కులు :సూర్యాపేట జిల్లా కోదాడ మండలం గుడిబండ గ్రామంలో సామాజిక సేవా దృక్పథంతో యారగని నాగాశేషు గౌడ్ మానవత్వాన్ని చాటుకున్నారు. శనివారం నాడు గ్రామానికి చెందిన ఎండి ముస్తఫా కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఆయన, వారికి చేదోడువాదోడుగా ఉండాలనే ఉద్దేశంతో 25 కేజీల బియ్యాన్ని విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్న వారికి తమవంతు సహాయం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న యారగని నాగాశేషు గౌడ్ ని అభినందించారు. "సహాయం చేసే గుణం అందరికీ ఉండదని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తినిస్తాయని" వారు పేర్కొన్నారు.

## కోడెం వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న

### భద్రాద్రి జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా.సురేష్



అశ్వారావుపేట, మార్చి 28 (నలుదిక్కులు ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామానికి చెందిన కోడెం వెంకటేశ్వర్లు సమమ్మ ల కుమార్తె వివాహానికి హాజరై ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా పాలనలో మాకు ఇందిరమ్మ ఇల్లు రావడం చాలా సంతోషంగా ఉంది అదే ఇంట్లో ఇప్పుడు మా అమ్మాయికి పెళ్లి చేయడం ఇంకా ఆనందశీగా ఉంది మా గ్రామ పంచాయతీ సర్పంచ్ కి మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కి గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు శుభకార్యంలో పాల్గొన్న నాయకులు భద్రాద్రి జిల్లా దిశ కమిటీ సభ్యులు బొర్రా సురేష్ వార్డు నెంబర్ తేజావత్.బాబు బాటి. రామారావు పద్దం.మల్లేష్ కోడెం. బాబురావు పుంజ. సత్యనారాయణ పాల్గొన్నారు

## 50వ డివిజన్ కార్పొరేటర్ దాసరి శ్రీనివాస్ కి సన్మానం

### తీపి జ్ఞాపకను అందజేసిన న్యాయవాది మారపాక రమేష్


చుంచుపల్లి మార్చి 29 (నలు దిక్కులు):కొత్తగూడెం నగరపాలక సంస్థ 50వ డివిజన్ కార్పొరేటర్ దాసరి శ్రీనివాస్ నల్ల శీను ను వారి బహుజన మిత్రబృందం ఘనంగా సత్కరించారు చేస్తూ మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు, కార్పొరేటర్ దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ తనను గౌరవప్రదంగా సత్కరించి ఒక తీపి జ్ఞాపికను అందజేసినందుకు ఎంతో




కార్పొరేటర్ గా ప్రమాణస్వీకారం చేసిన చిత్రపట జ్ఞాపికను బహుకరించారు ఈ సందర్భంగా వారి మిత్రులు స్పందిస్తూ మాదిగ సామాజిక వర్గానికి చెందిన దాసరి శ్రీనివాస్ 50వ డివిజన్ బరిలో నిలిచి గెలవటం సామాన్య విషయం కాదని ఎంతో కృషి పట్టుదల సమాజ సేవ గుణం ఉంటే తప్ప అది సాధ్యం కాదని అన్నారు కొత్తగూడెం ప్రాంతంలో మాదిగ జాతికి పెద్దన్న పాత్ర పోషిస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అనుచరుడిగా కొనసాగుతూ పవర్ పాలిటిక్స్ విధానాన్ని అనుసరిస్తూ తన వెనక ఉన్న ప్రజానీక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తున్న శీనన్నను అన్ని వర్గాల ప్రజలు ఐక్యతగా గెలిపించటం సంతోషకరమని పేర్కొన్నారు రానున్న కాలంలో దళిత బహుజన ప్రజా శ్రేయస్సు కోసం కృషి సంతోషకరమని అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటానని జాతి ఐక్యతే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతానని అన్నారు ఈ కార్యక్రమంలో మాదిగ మన భోజనాల రూపకర్త చదలవాడ సూరి మాదిగ ఐక్యవేదిక సుజాతనగర్ మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు కనకం సూరిబాబు ప్రత్యేక ఆహ్వానితులు బొట్ల శ్రీనివాస్ మాదిగ యువజన నాయకులు మొగిలి పాక మురళి ఐక్యవేదిక సహాయ కార్యదర్శి కేసు పాక వెంకటేశ్వర్లు దళిత సంఘం జిల్లా నాయకులు చనగ లక్ష్మణ్ దళిత సంఘం పట్టణ నాయకులు కుంపటి నాగరాజు బహుజన నాయకుడు రాజు యాదవ్ జెడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ జిల్లా అధ్యక్షురాలుగా కుదురుపాక నిర్మల

జూలూరుపాడు, మార్చి 28, (నలుదిక్కులు): నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షురాలుగా జూలూరుపాడు మండలం వెంగన్నపాలెం గ్రామానికి చెందిన కుదురుపాక నిర్మలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఇంతటి పెద్ద బాధ్యతలను నాకు అప్పజెప్పినందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న నాయి బ్రాహ్మణ సంఘం కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మన సంఘం తరఫున



ప్రభుత్వంతో పోరాడి ఏవైతే మనకి రావలసిన మనకు చెందాల్సిన హక్కులు ఉన్నాయో ఆ హక్కుల కోసం నిత్యం పోరాడుతూ మన నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులకు ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకుంటూ ఏవైనా సమస్యలు వచ్చినట్లయితే వాటిని పరిష్కరిస్తూ అందరిని ఐక్యం చేస్తూ మన జాతిని ముందుకు నడిపిస్తానని తెలియజేస్తున్నానని ఆమె అన్నారు అదేవిధంగా నాకు ఈ పదవి రావడానికి తన వంతు కృషి చేసిన కడియాల సత్యనారాయణ కి మరియు నాయి బ్రాహ్మణ సేవా సంఘ కుటుంబ సభ్యులందరికీ మరొకసారి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆమె అన్నారు

## ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ యుద్ధోన్మాద దాడులను నిరసిస్తూ

### మార్చి 29న హైదరాబాదులో జరుగు శాంతి ర్యాలీని జయప్రదం చేయండి

### సిపిఐ ,(ఎంఎల్) మాస్ లైన్

ఖమ్మం, మార్చి 28 (నలుదిక్కులు ):అరబ్ దేశంలో ఆయిల్ పెత్తనం కోసం అమెరికా సామ్రాజ్యవాదం ఆ దేశ అధ్యక్షుల్ని నిర్బంధించి భయం బ్రతుకులు గుర్తిస్తూ అరబుదేశాలను ఆక్రమిస్తున్న క్రమంలో ఇరాన్ పై ఇజ్రాయిల్ని ఉసుగుల్పి ఇరాన్ ప్రజల పైన ప్రభుత్వం పైన మిస్సయిల్స్ తో యుద్ధం చేయడాన్ని




ప్రపంచ దేశాలు మరియు ప్రజాస్వామ్యవాదులు ఇప్పటికే వ్యతిరేకిస్తున్నప్పటికీ అమెరికా తన ఆధిపత్య ధోరణి కొనసాగుతూనే ఉన్నది దీన్ని వెంటనే ఆపాలని ప్రపంచశాంతిని నెలకొల్పాలని ఇరాన్ పైన అమెరికా సాగిస్తున్న మరణకాండను ప్రజలు ప్రజా స్వమిక వాదులు ఖండించాలని మార్చి 29న హైదరాబాదులో జరుగు శాంతి ర్యాలీని సిపిఐ ఎంఎల్ (మాస్ లైన్)కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనే జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ (మాస్ లైన్) ఖమ్మం నగర కార్యదర్శి పి శోభ అన్నారు ఈరోజు ఖమ్మం నగరంలోని ఒకటవ డివిజన్ కైకోండయ్య గూడెంలో కామ్రేడ్ అయితన బొయిన వెంకన్న అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశంలో శోభ పాల్గొని మాట్లాడుతూ యుద్ధం వల్ల ప్రపంచ ప్రజలు అనేక ఇబ్బందులు గురవుతున్నటువంటి స్థితి ఉన్నది ఇరాన్ లో ప్రజలు ఇప్పటికి వేలాదిమంది చిన్న పిల్లలు చనిపోయినటువంటి పరిస్థితి ఉన్నది ఇరాన్ లో మొత్తం కూడా రక్తపుటేరులతోని వీధుల్లో నిండినటువంటి పరిస్థితి ఉన్నది ప్రపంచ ఆధిపత్యం కోసం చిన్నపిల్లలు సైతం చంపుతున్నటువంటి అమెరికా చర్యలను ప్రపంచ దేశాలు ఖండించాలని ఈ నరవేదాన్ని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఖండించకపోవడం విచారకరమని వారు అన్నారు యుద్ధము ఆపి ప్రపంచ శాంతిని నెలకొల్పాలని హైదరాబాద్ జరిగే నిరసన ర్యాలీలో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యకర్తల సమావేశంలో సిపిఐ ఎంఎల్ (మాస్ లైన్) ఖమ్మం జిల్లా నాయకులు సిహెచ్ శిరోమణి కే శ్రీనివాస్ నగర సహాయ కార్యదర్శి ఇమ్మడి వెంకటేశ్వర్లు నాయకులు జే లెనిన్ సిహెచ్ ధరణ్ కృష్ణ చిలకల నరసింహారావు బొమ్మకంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## మతోన్మాదానికి వ్యతిరేకంగా

### భగత్ సింగ్ స్ఫూర్తితో నేటి యువత ఉద్యమించాలి

ఖమ్మం, మార్చి 28 (నలుదిక్కులు ):బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారత స్వతంత్ర ఉద్యమంలో పోరాడి బ్రిటీష్ ప్రభుత్వానికి సింహ స్వప్నంగా పోరాటం చేసి దేశ ప్రజలందరూ ఒకటేనని దేశమత విముక్తి కోసం చిరుప్రాయంలో ఉరి స్తంభాన్ని పూలమాలగ స్వీకరించి యువతరానికి ఆదర్శమూర్తిగా నిలిచిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల 95వ వర్ధంతి సభల సందర్భంగా ఖమ్మం నగరంలోని ట్యాంకుబండపై ఫోటో




ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగింది అనంతరం పి ఓ ఘ జిల్లా కార్యదర్శి మంగతాయి,పి వై ఎల్ జిల్లా కార్యదర్శి భరత్, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు టి.లక్ష్మణ్, టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు కే.శ్రీను బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా దేశ ప్రజలందరినీ ఐక్యపరిచి స్వతంత్రం ఉద్యమంలో సరుకుగా పాల్గొన్నటువంటి భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవులు భారతమాత విముక్తి తన నిండు ప్రాణాలను ఆత్మబలం చేసినటువంటి స్థితి ఉన్నది కానీ నేడు అధికారంలో ఉంన్నాపాలకవర్గాలు దేశంలో ప్రజలను రెండు వర్గాలుగా చీల్చి పరిపాలన కొనసాగిస్తున్నటువంటి స్థితి ఉంది కులం మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ ఉన్నది దేశంలో నిరుద్యోగము విలాయకాండము చేస్తున్నది నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి వాటిని పరిష్కరించే దిశగా పాలకులు ఆలోచించకుండా కులం మతం పేరుతోనే ప్రజల్ని కొట్టుకునే విధంగా చేస్తున్నటువంటి స్థితి ఉన్నది దీనికి వ్యతిరేకంగా దేశంలో ఉన్నటువంటి యువతరం క్షమించారని ఏ లక్ష్యం కోసం ఈ ఆశయ కోసమైతే భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ నిండు ప్రాణాన్ని ఆత్మ బలిదానం చేసిందో వారి ఆశయాల కోసం నేడు పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపైన ఐక్యంగా పోరాట నిర్వహించాలని అన్నారు ప్రపంచంలో జరుగుతున్నటువంటి యుద్ధం అది ఆయిల్ పై ఆధిపత్యం కోసం అమెరికా సామ్రాజ్యవాదం ఇజ్రాయిల్ ఇరాన్ పై చెస్తున్న యుద్ధంని ప్రజలందరూ ఖండించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్ శిరోమణి,టియుసిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి జి.రామయ్య ,పి ఓ డబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షులు టి.ఝూన్సి సహాయ కార్యదర్శి పి.శోభ ,పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు ధరణ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ కొరతపై ప్రభుత్వ వైఫల్యం బహిర్గతం నో స్టాక్ బోర్డుతో ప్రజల ఆవేదన

### సక్రమంగా పునరుద్ధరించకపోతే ఆదివాసీ సేన ఆధ్వర్యంలో ఆందోళనలకు సిద్ధం

### వజ్జా జ్యోతి బసు ఆదివాసీ సేన రాష్ట్ర ఎక్జిక్యూటివ్ కమిటి సభ్యుడు

మణుగూరు మార్చి 28 (నలుదిక్కులు) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రభుత్వాలు వాణిజ్య గ్యాస్ కే పరిమితులు ప్రజలకూ అందుబాటులో గ్యాస్ ఉందని చెబుతున్నప్పటికీ వంటగ్యాస్ సిలిండర్ కొరత తీవ్ర స్థాయికి చేరుకుందనీ గ్యాస్ ఏజెన్సీల వద్ద ఎక్కడ చూసినా నో స్టాక్ బోర్డు దర్శనమిస్తుండటం ప్రభుత్వ పాలనలో ఉన్న ఘోర వైఫల్యానికి నిదర్శనం అని ఆదివాసీ సేన రాష్ట్ర ఎక్జిక్యూటివ్ కమిటి సభ్యుడు వజ్జా జ్యోతి బసు ఆరోపించారుప్రభుత్వం పత్రికా ప్రకటనల్లో గ్యాస్ సరఫరా సక్రమంగా జరుగుతోందని చెప్పడం పూర్తిగా అవాస్తవంమని క్షేత్రస్థాయిలో ప్రజలు రోజులు వారాలు తిరిగినా గ్యాస్ సిలిండర్లు దొరకని దుస్థితి ఏర్పడిందనీ ఇది సాధారణ విషయం కాదని ప్రజల ప్రాథమిక అవసరాన్ని కూడా నెరవేర్చలేని నిర్వాక పాలనకు ఇది స్పష్టమైన ఉదాహరణ అని అధికారులకు పాలనపై ఎలాంటి స్పష్టత లేకపోవడం గ్యాస్ ఏజెన్సీల వద్ద లభ్యతపై సరైన సమాచారం లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ ముఖ్యంగా గ్రామీణ మరియు ఆదివాసీ ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా మారిందనీ ప్రభుత్వం వెంటనే స్పందించి గ్యాస్ సరఫరాను



సక్రమంగా పునరుద్ధరించకపోతే ఆదివాసీ సేన ఆధ్వర్యంలో తీవ్ర ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నాము ప్రజలతో కలిసి రోడ్డెక్కి పోరాటానికి సిద్ధమవుతున్నామనీ, ప్రజల సహనాన్ని పరీక్షించకుండా నో స్టాక్ బోర్డు ఏర్పాటు కారణమైన నిర్లక్ష్యపు అధికారులూ బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని వాస్తవ సమచారం నూ అధికారులు ప్రభుత్వం నూ బహిర్గతం చేయాలని కోరారు

## తెలంగాణ ప్రభుత్వ నిర్వహించే అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ

### కో కన్వీనర్ గా ఉదయ్ స్వేరో వారియర్

ఖమ్మం మార్చి 28 (నలుదిక్కులు): అంబేద్కర్ భవన్లో జరిగినటువంటి మహానీయుల ఉత్సవ కమిటీ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కమిటీ ఉత్సవ కమిటీ కో కన్వీనర్ గా వైరా సిరిపురం గ్రామానికి చెందిన భీమ్ వారియర్స్ అధ్యక్షులు మరియు మాజి బిఎస్పి జిల్లా ఇన్చార్జి ఉదయ్ స్వేరో వారియర్ ని నియమించడం జరిగినది ఉదయ్ స్వేరో వారియర్ మాట్లాడుతూ ఏప్రిల్ నెల 14వ తారీఖున తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేటువంటి అంబేద్కర్ వేడుకల్లో ఖమ్మం కలెక్టర్ జిల్లా ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నారు కావున జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగినది.



## మార్చి చివర్లోనే మిర్చి ఖతం

### పెట్టుబడులు రాక లబోదిబోమంటున్నా మిర్చి రైతులు

### రాష్ట్ర ప్రభుత్వం కనికరం చూపి కావిడి మోత సహాయం చేయాలి

### మిర్చి రైతులు




జూలూరుపాడు, మార్చి 28, (నలుదిక్కులు): మండల వ్యాప్తంగా ప్రతి ఏట మిర్చి పంటలు ఏప్రిల్ చివరిదాకా మే నెల రెండో వారం దాకా మిర్చి పంటలు వస్తూ ఇటు రైతులకు సరేనా దిగుబడిని అందిస్తూ అటు కూలీలకు ఉపాధి కల్పించేటటువంటి మిర్చి పంట ఈ ఏడాది మార్చి చివర్లోనే మండల వ్యాప్తంగా మిర్చి పంటలు సరైన దిగుబడి లేక ఎండిపోయి పశువులను మేపే స్థితికి వచ్చినటువంటి పరిస్థితులు మండల వ్యాప్తంగా కనపడుతున్నవి మిర్చి సాగు చేసిన రైతులకు సరైన దిగుబడులు రాక పెట్టిన పెట్టుబడులు రాక లబోదిబోమంటున్నారు మిర్చి సాగు చేసిన రైతులు ఈ పరిస్థితినంత గమనించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మండల వ్యాప్తంగా మిర్చి సాగు చేసి సరైన పెట్టుబడులు రాక నష్టాల కావిడిని మోస్తున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం చేయూతనందించి అత్యధికంగా నష్టపోయిన మిర్చి రైతులను ఆదుకోవాలని మండల వ్యాప్తంగా ఉన్న కొందరు మేధావులు రాష్ట్ర ప్రభుత్వానికి తెలుపుతున్నారు

## గానుగపాడు గ్రామాన్ని అభివృద్ధి పరచండి

### గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ యువత



చంద్రుగొండ మార్చి 28 (నలుదిక్కులు): మండల పరిధిలో ఉన్న గానుగపాడు గ్రామంలో గ్రామాభివృద్ధి కొరకు గ్రామపంచాయతీ సెక్రటరీ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది బ్లీచింగ్ చల్లడం శానిటైజర్ దోమల మందు పిచికారి స్మశాన వాటిక డంపింగ్ యార్డ్ రైతు వేదికల అభివృద్ధి చేయటం త్రాగునీరు సమస్యల గురించి పలు అంశాల గురించి మండల నాయకులు వాసం శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రాచబంటి ఏడుకొండలు పణితి కాంతారావు కాకెల్లి ఆనందం కట్టా హేమంత్ కుమార్ గ్రామ యువత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## బార్ ఉపాధ్యక్షుడిగా కాటూరి

### నీతి నిజాయితీగా ఉండటం వలనే గెలుపొందాను

### కాటూరి సంజీవరావు (అడ్వకేట్)



పాల్వంచ, ప్రతినిధి రవి మార్చి 28, (నలుదిక్కులు): పట్టణంలో గల ఇందిరా నగర్ కాలనీకి చెందిన కాటూరి సంజీవరావు కొత్తగూడెం బార్ అసోసియేషన్ నిన్న జరిగినటువంటి ఎన్నికల్లో ఉపాధ్యక్షునిగా కాటూరి సంజీవరావు భారీ మెజార్టీతో గెలుపొందారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు న్యాయం అందాలని సంకల్పంతో ఎన్ని ఒడుదుడుకులు ఎదురైన పట్టుదలని విక్రమార్కుల్లా లా పట్టా పొంది న్యాయవృత్తిలో ముందుకు సాగుతూ నీతిగా నిజాయితీగా ఉండటం వల్లే నా తోటి న్యాయవాదులందరూ నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించడం జరిగిందని ఆయన అన్నారు అదేవిధంగా నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను ముందు రోజుల్లో కూడా ఇలానే పేద ప్రజలకు న్యాయం అందిస్తూ నాతోటి న్యాయవాదులతో సన్నితంగా ఉన్నాను ఇక జరగబోయే రోజుల్లో కూడా అలానే ఉంటూ ఎటువంటి సమస్యలు ఎదురైనా నా పెద్దల దృష్టికి తీసుకువెళ్లి నాతోటి న్యాయవాదులతో చర్చించి ఆ సమస్యలు పరిష్కార దశగా అడుగులు వేస్తానని ఆయన తెలియజేస్తూ మరొకసారి నా వ్యక్తిత్వాన్ని నమ్మి నాకు ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్క న్యాయవాదికి పేరుపేరునా ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని ఆయన అన్నారు

## తోటి దివ్యాంగురాలుకు కుట్టుమిషన్ బహూకరణ

గద్వాల జిల్లా,మార్చి 28 (నలుదిక్కులు): జిల్లా దివ్యాంగుల సేవా సంగం అధ్యక్షులు చంటిబాబు.జిల్లా అధ్యక్షురాలు మిస్సమ్మ జూనియర్ అధ్యక్షరాలు వడ్ల మంజుల జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగురాలుకు 'హిందూ' అనే అమ్మాయికి జీవనోపాధికి సంబంధించిన కుట్టు మిషన్ తోటి దివ్యాంగులు బహుకరణ చేశారు. మరియు జిల్లా సేవా సంఘం అధ్యక్షులు




చంటిబాబు 2000/-రూపాయలు, బిసమ్మ 1000/- రూపాయలు, రాజా 1000/- రూపాయలు, నాగమ్మ 1000/- రూపాయలు, పద్మమ్మ 1000/- రూపాయలు, మన్నాపురం రాములన్న 500/- రూపాయలు, గుడ్డెం దొడ్డి లక్ష్మి 500 /- రూపాయలు అందరు దివ్యాంగులు ఆర్థిక ఇవ్వడం జరిగింది.అలాగే ఇంకా ముందు ముందు ఆపద లో ఉన్న దివ్యాంగులను ఆదుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలోగూడెం దొడ్డి లక్ష్మి,మన్నాపురం రాము లన్న, రజియాబేగం, నాగమ్మ, మద్దమ్మ,జిల్లా అధ్యక్షురాలు బిసమ్మ,,జూనియర్ అధ్యక్షురాలువడ్లమంజుల,తదితరులు ఉన్నారు

## రాజోలి మండలం మాన్ దొడ్డి పచ్చర్ల గ్రామాలను సందర్శించిన

### రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్

గద్వాల జిల్లా, మార్చి 28 ( నలుదిక్కులు):నేషనల్ వైరల్ హెపటైటిస్ కంట్రోల్ ప్రోగ్రాం డాక్టర్ అమర్ సింగ్ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ శివ బాలాజీ రెడ్డి జాయిన్ డైరెక్టర్, ఐ డి ఎస్ పి డాక్టర్ జాన్ బాబు,



అడిషనల్ డైరెక్టర్ లెప్రసి, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి రాజు, డాక్టర్ మధుబాబు.జోగులాంబ గద్వాల జిల్లా నందు ఈరోజు ప్రచురితమైన ఈ ఊర్లకు ఏమైందో అనే శీర్షిక పేపర్లో రావడంతో రాజోలి మండలం మన్ దొడ్డి,పచ్చర్ల,గ్రామాలలో హెపటైటిస్ సి మరియు పెరాలసిస్ దయాలసిస్ కేసులు ఎక్కువ ఉన్నాయని వార్త రావడంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె సంధ్యాకిరణ్మయి ఆధ్వర్యంలో రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ మరియు బృందం గ్రామాలను పర్యటించడం జరిగింది అనంతరం ప్రజలతో సమావేశమై చర్చించడం జరిగింది సందర్భంగా డాక్టర్ అమర్ సింగ్ మాట్లాడుతూ హెపటైటిస్ సి నీటి వలన రాదని ఏ విధంగా వస్తాయంటే శారీరక శ్రమ లేకపోవడం అధిక కొలెస్ట్రాల్ ఉండడం బీపీ షుగర్ నియంత్రణలో లేకపోవడం వస్తాయని ముఖ్యంగా ప్రజలలో ఇట్టి వ్యాధుల గురించి అవగాహన కల్పించాలని మరియు రాజోలి మండలం గ్రామాల యందు క్యాంపులు నిర్వహించి అందరికీ బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించి రక్త నమూనాలను సేకరించి టి హాబ్ కు పంపించాలని మరియు అవసరమైన వారికి మందులు పంపిణీ చేయాలని అందరికీ అవగాహన కల్పించాలని సందర్భంగా తెలిపారు అనంతరం రాజోలి పిఎస్సి సందర్శించి డాక్టర్ మధుబాబు అన్ని గ్రామాలలో పరీక్షలు నిర్వహించి ఫాలోఅప్ చేయాలని తెలిపారు సమావేశానికి మాన్ దొడ్డి సబ్ సెంటర్ వైద్య సిబ్బంది గ్రామ సర్పంచ్ సుజాత, ఉప సర్పంచ్ భీమన్న గ్రామస్తులు జిల్లా కో ఆర్డినేటర్ శ్యామ్ సుందర్ ఎం పి హెచ్ ఈ ఓ రామకృష్ణ హెల్త్ అసిస్టెంట్ రంజిత్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రభుత్వ మెగా వైద్య శిబిరం విజయవంతం



జమ్మికుంట ,మార్చ్ 28, (నలుదిక్కులు):తెలంగాణ ప్రభుత్వ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా జిల్లా కలెక్టరు, జిల్లా వైద్యారోగ్య శాఖధికారి ఆదేశాల మేరకు ఈరోజు జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో మెగా స్పెషలిస్ట్ ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ మెగా వైద్య శిబిరంనకు ముఖ్య అథితి గా వావిలాల గ్రామ సర్పంచ్ కొండా అర్జున్ హాజరై, వైద్య శిబిరాన్ని ప్రారంభించినారు. ఈ వైద్య శిబిరాన్ని ఉద్దేశించి సర్పంచ్ కొండా అర్జున్, డాక్టర్ వరుణ, హెల్త్ ఎడ్యుకేటరు మోహన్ రెడ్డి మాట్లాడుతూ, కరీంనగర్ నుండి వచ్చిన ఆరు రకాల వైద్యుల సేవలు ఉపయోగించు కోవాలని వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు సూచించారు. ఎముకల,డెంటల్, కండ్ల, ప్రిడియాటిక్స్, గైనాకలజీ, జనరల్ మెడిసిన్ లకు సంబందించిన ఆరోగ్య సమస్యలు ఉన్న వారు ఎ్ై ద ్ ్ య ల క ్ ు చూపించుకొని, పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు తెలియ జేసినారు. ఆరోగ్య పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలన్నారు. హెల్త్ ఎడ్యుకేటరు మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ఎండ తీవ్రతలవల్ల ఉష్ణో గ్రతలు పెరిగి ప్రజలు వడ దెబ్బకు గురయే అవకాశం ఉన్నందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ వేసవి కాలంలో తెలుపు రంగు కాటన్ దుస్తులు ధరించాలని, తలకి టోపీ, రూమలు ధరించాలని, రోజుకి మూడు నుండి ఐదు లీటర్లల మంచి నీరు త్రాగాలని, ఎండలేని సమయంలో వ్యవసాయ, ఉపాధి హామీ పనులు చేసుకోవాలని, డి హై డ్రెషన్ కాకుండా ఉండేందుకు ఓ ఆర్ యస్ ద్రావనాలను తీసుకోవాలని ప్రజలకు, గ్రామస్తులకు సూచించిన్నారు. ఈ మెగా వైద్య శిబిరంలో 155 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి,ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగినది. 37 మందికి ల్యాబ్ పరీక్షలు చేసి, వారి రక్త నమూనాలను సేకరించి, పరీక్షల నిమిత్తం టి హబ్ కి పంపించడం జరిగినది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వావిలాల గ్రామ సర్పంచ్ కొండా అర్జున్, వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వరుణ, హెల్త్ ఎడ్యుకేటరు మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ సతీష్, హెల్త్ సూపర్ వైజర్స్ అరుణ, సదానందం, స్పెషలిస్ట్ డాక్టర్స్, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, ఫార్మసిస్టు రాజశ్రీధర్ రావు, నర్సింగ్



ఆఫీసర్ సాయికుమార్, ఏఎన్ఎం లు రమ, కవిత, హైమావతి, రజిత, సంధ్యారాణి, పంచాయతీ సెక్రటరీ రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రావి వీర వెంకయ్య 34వ వర్ధంతి వేడుకలు

### సిపిఎం పార్టీ ముష్టిబండ శాఖ కార్యదర్శి కొలిక్కిపోగు శ్రీనివాసరావు అధ్యక్షతన



దమ్మపేట, మార్చి 28, (నలుదిక్కులు): మండల పరిధిలోని ముష్టబండ గ్రామంలో. సిపిఎం పార్టీ నాయకులు అమరజీవి. కామ్రేడ్ రావి వీర వెంకయ్య. 34. వ. వర్ధంతి పార్టీ మండల కమిటీ సభ్యులు. ముష్టబండ శాఖ కార్యదర్శి కొలిక్కి పోగు శ్రీనివాస్ రావు అధ్యక్షతన జరిగింది మొట్టమొదట పార్టీ జెండాను వీర వెంకయ్య స్మారక స్థూపం వద్ద సిపిఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెర పార్టీ పుల్లయ్య ఎగురవేశారు. వెంకయ్య చిత్రపటానికి పూలమాలను మాజీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డా లక్ష్మీనారాయణ వేసి ఘనంగా నివాళు లర్పించారు తరువాత జరిగిన వర్ధంతి సభలో కొక్కెర పార్టీ పుల్లయ్య మాట్లాడుతూ రావి వీర వెంకయ్య తాను జీవితాంతం మార్క్సిస్టు పార్టీ జెండాను భుజాలు వేసుకొని పని చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల కార్యదర్శి మొరంపూడి శ్రీనివాసరావు ముష్టిబండ్ల గ్రామ శాఖ సభ్యులు అనిల్ కుమార్ హెచ్ మల్లేశ్వరరావు రావి వీర వెంకట కుమార్ జగన్నాథపు శ్రీనివాసరావు చీకటి వెంకట లక్ష్మీనారాయణ గ్రామ పెద్దలు కూకలకుంట సత్యనారాయణ కూకలకుంట చిట్యారావు కుక్కలకుంట భద్రయ్య రవి జోనెబోయిన శ్రీనివాసరావు బసవ శ్రీనివాసరావు. జగపతి లక్ష్మీనారాయణ ఉడుతనేని రవి తదితరులు పాల్గొన్నారు

# ప్రజల ప్రాణాలు పోతున్నాయి అన్న పట్టించుకోరా?

- ●డంపింగ్ యార్డ్ వలన చుట్టుపక్కల ప్రకృతి మొత్తం దెబ్బతింటుంది.
- ●డంపింగ్ యార్డ్ రద్దు కోరుతూ రిలే నిరాహార దీక్ష చేస్తున్న శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపిన సబ్బాని వెంకట్.
- ●అనంతరం స్థానిక విలేకరులతో డంపింగ్ యార్డ్ పరిశీలన సబ్బాని.



కరీంనగర్ జిల్లా,మార్చి 28, (నలుదిక్కులు): హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ రద్దు చేయాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న శిబిరాన్ని ప్రముఖ సామాజికవేత్త సబ్బని వెంకట్ పాల్గొని వారికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం ప్రజల ప్రాణాలు పోతున్నాయి అన్న పట్టించుకునే నాయకులే లేరని విమర్శించారు. హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు మాజీ ప్రజా ప్రతినిధులకు, ప్రజా ప్రతినిధులకు అవకాశం కల్పించి మంత్రులుగా ఎమ్మెల్యేలుగా గెలిపించుకున్న హుజురాబాద్ నియోజకవర్గానికి అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారని ఉత్త తెలంగాణ జిల్లాలకు సంబంధించిన చెత్తను తీసుకురావడం లో విజయం సాధించారని విమర్శించారు. ఈ సందర్భంగా సబ్బాని మాట్లాడుతూ హుజరాబాద్ మండలానికి సంబంధించిన చెత్తని తీసుకొచ్చి మూడు నాలుగు ఎకరాల్లో ఖాళీస్తేనే పరిస్థితి దారుణంగా ఉందని అలాంటిది ఉత్తర తెలంగాణ జిల్లాల అయినటువంటి వరంగల్ సిద్దిపేట కరీంనగర్



ఉమ్మడి జిల్లాల నుండి సేకరించిన చెత్తను తీసుకొచ్చి ఇక్కడ కలిస్తే చుట్టుపక్కల 20 నుండి 30 కిలోమీటర్ల లోపు ప్రజలు ఇళ్లల్లో నివసించే పరిస్థితి ఉంటుందని ప్రశ్నించారు. ప్లాస్టిక్ ను కలిస్తే దాని నుండి వచ్చే పొగ వల్లన ఊపిరితిత్తుల క్యాన్సర్, చర్మ వ్యాధులు వ్యాప్తి చెంది చుట్టుపక్క గ్రామాల్లో ప్రజలు నివసించలేని భయంకరమైన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నివాస ప్రాంతాలకు దూరంగా ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి ఈ యొక్క డంపింగ్ యార్డ్ ను అక్కడికి తరలించాలని సబ్బాని వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## డివైడర్లకు ఫ్లెక్స్ ఏర్పాటు చేయడం వల్ల ఆక్సిడెంట్లు

### అసలు ఫ్లెక్స్ ఏర్పాటు కోసం పర్మిషన్ తీసుకుంటున్నారా..?

పాల్వంచ ప్రతినిధి రవి మార్చి 28 (నలుదిక్కులు)




త్వరలో జరిగే కార్పొరేషన్ మీటింగ్ లో కార్పొరేషన్ కమీషనర్ , మేయర్ , డిప్యూటీ మేయర్ , కార్పొరేటర్లు అందరూ కౌన్సిల్లో తీర్మానించి పోలీస్ శేఖ వాళ్ళకి ఆదేశాలు ఇస్తేనె మన పాల్వంచలో ఆక్సిడెంట్లు నియంత్రించగలుగుతాము కనుక ఇక మీద ఈ డివైడర్ మీద ఫ్లెక్స్ ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలి.కార్పొరేషన్ అధికారులు ఇకమీదైనా రాజకీయ నాయకుల, వ్యాపారస్తుల మొదలగు ఫ్లెక్స్ లు పాల్వంచ ప్రజల శ్రేయస్సు కోసం కనీసం మెయిన్ రోడ్ డివైడర్ మీద ఏర్పాటు నిషేదించాలి.ఈ యొక్క మార్పు రాజకీయ నాయకుల నుంచే ప్రారంభం అవ్వాలని పాల్వంచ ప్రజలు కోరుతున్నారు

## ఎస్టీ బాయ్స్ హాస్టల్ వార్డెను తక్షణమే విందులో నుండి తొలగించండి

### పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు ముసలి సతీష్ కుమార్

చర్ల మార్చి 28 (నలుదిక్కులు)విద్యార్థుల బియ్యం పప్పులు అమ్ముకుంటున్న ఎస్టి గర్ల్స్ ఆస్టల్ వార్డెన్నీసత్యనారాయణపురం ఎస్టి బాయ్స్ ఆస్టల్ వార్డెన్ నీ తక్షణమే విదులలోనుండి తొలగించి వారిపై జిల్లా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలనీ పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ ముసలి సతీష్ డిమాండ్నిన్న శ్రీరామ నవమి నాడు భద్రాచలం డిడి పర్ణశాల డ్యూటీలో భాగంగా గిరిజన బాలికల హాస్టల్ వార్డెన్ నాగమణి గారికి ఫోన్ చేసి వంట ఏర్పాటు చెయ్యండి విజిట్ కి వస్తున్నాం అని చెప్పిమరి విజిట్ కి వచ్చారు దీనిని బట్టి ఆలోసిస్తే ఎం అర్థం అవుతుంది అనేది జిల్లా అధికారులు అర్థం చేసుకోవాలనీ చర్ల మండలంలో ఉన్న ఎస్పీ గర్ల్స్ హాస్టల్స్,,త్యనారాయణపురం ఎు బాయ్స్ హాస్టల్ విద్యార్థి విద్యార్థినీల బియ్యం పప్పులు అమ్మకుంటు నీళ్లచారు చాలి చాలని అన్నం పెడుతూ వంట వాళ్ళు ముగ్గురు ఉన్న విద్యార్థులతో వంట కూడా వండిస్తూ చపాతిలు కూడా రుద్దిస్తున్నారు విద్యార్థుల పొట్టకొడుతుంటే ఎన్నిసార్లు డిడి కి కంప్లైంట్ చేసిన పట్టించుకోని




పరిస్థితి దీన్నిబట్టి చూస్తే ఇందులో డిడికూడా వాటా ఉంది అని స్పష్టంగా అర్థం అవుతుంది ఎటువంటి అనుభవం ట్రయినింగ్ తీసుకోని ఈ ఇద్దరు వార్డెన్ లు విధులలో నుండి తొలగించి అనుభవం కలిగిన వార్డెన్ లను ఏర్పాటు చెయ్యాలని పి వై ఎల్ ప్రగతిశీల యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ ముసలి సతీష్ అన్నారు అనుభవం లేని ఇట్లాంటి వార్డెన్ ను తొలగించకాపోతే 108మంది విద్యార్థులు వచ్చే సంవత్సరానికి 50శాంతం పడిపోతుందని అనుభవం కలిగిన వార్డెన్ ను తక్షణమే ఏర్పాటు చెయపి వై ఎల్ ప్రగతిశీల యువజన సంగంగా ఐ టి డి ఏ, పి ఓని కోరటం జరుగుతుంది పాతచర్ల ఎస్టి గర్ల్స్ ఆస్టల్ పిఎంహెచ్ కాలేజీ గర్ల్స్ హాస్టల్ ఈ రెండు హాస్టల్స్ కు ఇంచార్జ్ గా ఉన్న వార్డెన్ నాగమణి కూడా అదే పద్ధతిలో బియ్యం పప్పులు పీఎంహెచ్ కాలేజీ విద్యార్థినీల ఆస్టల్ లో వాచ్ మేన్ గా పనిచేస్తున్న వెంకటమ్మ డబల్ బెడ్రుం ఇంట్లో దించుతూ అక్కడినుండి బయట వాళ్ళు వచ్చి కేజీ,30, రూపాయలకు క్వింటా 3000,రూపాయలకు కొనుక్కొని పోతున్నారని వార్డెన్ లు అమ్ముకొనీ సొమ్ము చేసుకుంటూ జల్సాలు చేస్తున్నారు ఈ విషయాలు ఎవరికీ చెప్పొద్దని విద్యార్థులను భయందోళనకు గురిచేస్తూ దుర్మార్గానికి పాల్పడుతున్నవీరి ఇద్దరినీ విధులనుండి తొలగించి ఇటువంటి వారిపై తక్షణమే కేస్ నమోదు చేసి,కఠిన చర్యలు తీసుకోవాలనీ ఓర్పుతో అనుభవం ఉన్నావారినీ పైన తెలిపిన రెండు హాస్టల్స్ కి వార్డెన్ గా నియమించాలనీ పి వై ఎల్ ప్రగతిశీల యువజన సంఘం గా జిల్లా అధికారులను కోరుతున్నాము లేనియడలా దశలవారి ఆందోళనలు చేస్తామని హెచ్చరిస్తున్నాం

## ఘనంగా గ్రంథాలయ సభ్యత్వ నమోదు కార్యక్రమం




పాల్వంచ , మార్చి 28 (నలుదిక్కులు )తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా శనివారం పాల్వంచ శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ సభ్యత్వ నమోదు కార్యక్రమం మరియు గ్రంథాలయ పండుగ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ముఖ్య అతిథిగా హాజరై, గ్రంథాలయ సభ్యత్వ నమోదు ప్రక్రియను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్‌తో పాటు అతిథులుగా పాల్గొన్న 1వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి సీరం సుగుణ, స్టార్ చిల్డ్రన్ హై స్కూల్ కరస్పాండెంట్ జి. భాస్కరరావు మాట్లాడుతూ.. విద్యార్థులు, నిరుద్యోగులు గ్రంథాలయ సేవలను వినియోగించుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, తద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం వార్డు కౌన్సిలర్ శ్రీమతి సీరం సుగుణ, లైబ్రేరియన్ కే. మధుబాబును , చైర్మన్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు, స్టార్ చిల్డ్రన్ హై స్కూల్ విద్యార్థులు డాక్టర్ జ్యోత్స్న మరియు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు

## లవకుశలగా అక్క చెల్లెల్లు స్టేజి ప్రోగ్రామ్స్

పాల్వంచ మార్చి 28 నలు(దిక్కులు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో అన్విత శ్రీ శ్రీవర్షిత అనే ఇద్దరు అక్క చెల్లెలు గత ఆరు సంవత్సరాలుగా లవకుశలుగా స్టేజ్ ప్రోగ్రామ్స్ ఇస్తు ప్రశంసలు పొందారు పల్వంచకు చెందిన ఇద్దరు చిన్నారులు లవకుశలుగా మంచి గుర్తింపుని పొంది పవిత్రమైన భద్రాచల సీతారాముల వారి ఆశీస్సులతో అక్కడ ప్రోగ్రాం చేయడం



అందరి మన్ననలు పొందుతున్నారు మన పాల్వంచలోని భజన మందిరంలో అనేకమార్లు లవకుశలుగా ప్రోగ్రాంలో ఇచ్చారు ఈసారి భద్రాచలం సీతారాముల కళ్యాణం ఆధ్వర్యంలో మూడు గంటల పాటు రామ కీర్తనలను ఆల పించి లవకుశ లుగా చేసి అందరి అందరిని ఆకట్టుకుంది వీరికి ఆరు సంవత్సరాలుగా మంచిశిక్షణ ఇచ్చినటువంటి పాల్వంచ లోని జై సంతోషి మాత నృత్యాలయం లో శిక్షణను ఇచ్చినటువంటి వరలక్ష్మి ని తల్లిదండ్రులు ప్రజలు అభినందించారు.

## శ్యామల గోపాలం ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

### ఉచిత కంటి పరీక్షలు కళ్ళజోళ్ళు పంపిణీ



పాల్వంచ మార్చి 28 (నలుదిక్కులు) కార్పొరేషన్ పరిధిలో9వ డివిజన్ రామచంద్రాపురం (గుడిపాడు)లో శ్యామల గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఎన్. సురేష్ రెడ్డి ఎన్ ఎస్ ఆర్ఆధ్వర్యంలో కంటి చూపుతో ఇబ్బందులు పడుతున్న వారికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి వారికి కళ్ళజోళ్ళు సహాయం అందించి నిరుపేద వృద్ధులకి మహిళలకి వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి సంతోషంతో కృతజ్ఞతలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ ఎస్ ఆర్ టీం సభ్యులు జి ఎస్ ఎస్ రాష్ట్ర యువజన నాయకులు అరేం ప్రశాంత్ రాజమోహన్ రెడ్డి పాల్గొన్నారు

నలుదిక్కులు
జాతీయ డిజిటల్ తెలుగు దినపత్రిక ప్రతిక్షణం - ప్రజల పక్షం

## డ్రగ్స్ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

# కలెక్టర్ ఆదేశాలు



అన్నమయ్య మార్చి 28 (నలుదిక్కులు) జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. మదనపల్లి కలెక్టరేట్‌లో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లితో కలిసి నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నారు. పాఠశాలలు, కళాశాలల సమీపంలో డ్రగ్స్ విక్రయాలపై కఠిన నిఘా పెట్టాలని సూచించారు. యువతకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. "ఆపరేషన్ వజ్ర ప్రహార్" ద్వారా డ్రగ్స్ నెట్‌వర్క్‌లపై ప్రత్యేక దాడులు కొనసాగుతున్నాయని ఎస్పీ వెల్లడించారు. డ్రోన్ల సహాయంతో గంజాయి సాగు, అక్రమ కార్యకలాపాలను గుర్తించి అరికడుతున్నామని తెలిపారు